సంచిక
తెలుగు సాహిత్య వేదిక
తెలుగులో తొలి డైనమిక్ వెబ్ పత్రిక


భావ గద్యపద్య మహాకవి ఆధునిక వాగనుశాసనుడు

Posted By: మాడభూషి శ్రీధర్ on: June 01, 2025 No Comments

[30 మే 2025న ప్రముఖ కవి శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ గారి వర్ధంతి సందర్భంగా – శ్రీ మాడభూషి శ్రీధర్ రచించిన 'భావ గద్యపద్య మహాకవి ఆధునిక వాగనుశాసనుడు' అనే రచనని అందిస్తున్నాము.]

గుంటూరు శేషేంద్రశర్మ గురించి ఏమని చెప్పను. ఆయన భావనలు ఎక్కడినుంచి వస్తాయో తెలియదు. కవితలు ఏ విధంగా ప్రవహిస్తాయో అర్థం కాదు. ఆ భావనలే ఆయన సృజన.

మహాకవి, రచయిత, తెలుగు సంస్కృత భాషల్లో అద్భుతమైన పట్టు కలిగిన గొప్ప నవలారచయిత. శర్మగారితో కలిసి, వారి ఇంట్లో చాలా సేపు సాహితీ వైభవం గురించి ముచ్చట్లు చెప్పుకునే అవకాశం వచ్చింది ఈ రచయితకు. చాలాసార్లు శేషేన్ ప్రసంగాలను కూడా వినగలడం అదృష్టం. ఈ భావన చూడండి!




శేషేంద్ర శర్మ 28.8.15 పెళ్లినాటి శుభపత్రిక

'కోకిల కంఠం ఎలా పేలిపోతున్నది'ట!

కోకిల కంఠం ఎలా పేలిపోతున్నాయనే భావన. మరి కొన్ని బ్రహ్మాండమైన భావనలు: 'పుష్ప దేవతలై, వాక్యాలు పట్టాలు తప్పి, పాటలు నినాదాల, రాళ్లై చెప్పులై రాలుతున్న' అన్నారు. "కన్నీళ్లు పుస్తకాలుగా మార్చి అమ్ముకుతినే కవుల్ని" అనే పదాల్లో ఎంత కసి, ప్రశ్న, ఆవేదన, ఈ వ్యాసంలో ప్రతిక్షణం ప్రతికణం, ప్రత్యక్షం కనిపించే కవిత్వం ఇది కదా. ఇక్కడ పుష్పాలు ప్రవహిస్తాయి. పంచభూతాలు కుట్ర చేస్తున్నాయి. గులాబీలు కూడా నీ చిరునవ్వుల్ని కాపీ కొడుతన్నాయట. అన్ని గొప్ప కవితలన్నీ కాపీచేసుకునే వాళ్లు ఉంటాయంటే, ఎంత గొప్ప ఎంత నీచం? వాటికి కావలసింది స్వప్న పరిమళాల్లో లీనమయిపోతున్నావు అంటున్నాడు. అవి నగ్న శాఖల్లో, అవి అందులో నక్షత్రాలు పూస్తాయి. ఒక్క పువ్వెడు వసంతం కోసం ఆకులన్నీ అని ప్రకటిస్తున్నారు. ఇది 'పువ్వెడు' కొత్త ఆలోచనలు రాల్చుకుంటున్నాయి. ఇది సజీవ భావోద్వేగం. సత్యాక్షరాలు రాలుస్తుంది. వెయ్యిదీప జ్యోతులు, ఎండల పాండిత్యం అనుభవించే కర్షకుడికి కబురు పంపిస్తున్నారట.

ఇన్నిన్ని భావనలు ఎక్కడనుంచి వస్తాయి

ఎన్ని ఇన్నిన్ని భావనలు ఎక్కడినుంచి పుడుతున్నాయి. ఆ శేషేంద్రుని మెదళ్ల పొరల్లో అక్కడ ఏమున్నాయి. ఎక్కడ సృష్టిస్తున్నాయి. ఎక్కడినుంచి తయారు చేసారు. ఇది ఎంత రాసినా విన్నా చదివినా సరిపోదు. ఎన్నని పేజీలన్ని ఇవ్వగలను. అక్కడ మనం కొత్త భావనలు కొనుక్కోవచ్చు, అడుక్కోవచ్చు. కొత్తవి కనిపెట్టవచ్చు.



శేషేంద్ర అధునిక మహాభారతానికి అనుబంధ కావ్యంగా 'జనవంశం' మరో కావ్యం సృష్టించారు. అందులో కొన్ని కావ్య లక్షణాల సవాల ఆలోచనలు కనపడతాయి.

"విధి నా చేతికిచ్చిన విషపాత్రిక నగరం
ఇక్కడే వెయ్యిసార్లు నా లోకాల్ని కోల్పోయా"

మరో చోట

"రాళ్ళ కన్నీళ్లు వ్యాపించిన ఈ ఘాములపైన వేస్తాడు ఒకడు-
ఇనుప కందరాల దేహంమీద సుళ్లు తిరిగేము"-

అనీ అంటూ అశ్చర్యపడతాడు.

"అరే నా దేశంలోనే నా గొంతు పరాయిదైపోయిందే"
"అరే ఈ గుంపుకు ఎలా మేల్కొనాలో తెలియదు-
ఎలా బాహువులు చాపి తన ఇనుపకాళ్ల
ఇలాతలంలో మోపాలని తెలియదు"

అందుకే ఆధునిక వాగనుశాసనుడు శేషేంద్ర

అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు, (ప్రచురణ 1987). మాజీ వైస్ ఛాన్సలర్, (తెలుగు యూనివర్సిటీ) ప్రముఖ కవి, సంపాదకుడు అచార్య పేర్వారం జగన్నాథం, వరంగల్లు, ప్రొఫెసర్, సికె ఎం కళాశాల ప్రిన్సిపాల్, చెప్పిన మాటలు ఇవి: "గుంటూరు శేషేంద్ర శర్మ 'నా దేశం నా ప్రజలు' (1975) అధునిక ఇతిహాసంగా చెప్పబడింది. అభివ్యక్తిలో, అలంకారికతలో, వస్తు విన్యాసంలో కవి తనదైన వ్యక్తిత్వాన్ని ముద్రించుకున్నాడు. విప్లవభాషా విధాతగా పేరుగన్నాడు. ఈయన 'కవిసేన మేనిఫెస్టో' (1977) పేరుతో అధునిక కావ్యశాస్త్రాన్ని కూడా రచించి నేటి యువతరాన్ని అకర్షిస్తున్నాడు. పద్యాల్లో వచన కవితా ప్రక్రియలో కావ్యాలనేకంగా రచిస్తూ సమకాలిక కవితారంగంలో శిఖరాయమానంగా వెలుగుతున్నాడు. కొంగ్రొత్త ప్రయోగాలతో కావ్యభాషా స్వరూపంలో మార్పుతెస్తున్న అధునిక వాగనుశాసనుడు శేషేంద్ర."

ఒక్క పాట చాలు

నాకు తెలిసి ఒకే ఒక సినిమా పాట రాశారు. అదీ హైదరాబాద్‌లో వారి ప్యాలెస్ వంటి గృహంలో మాట్లాడే అవకాశం లభించింది. అక్కడ ఈ సినిమా రచన ఈ గృహంలోనే వచ్చింది. అక్కడ చిత్రీకరించిన దృశ్యాలు కూడా ఉంటాయి.

తోట నిదురించిందట. అప్పుడు పాట ఒకటి వచ్చిందట. కన్నుల్లో నీరు తుడిచిందంట. కమ్మటి కల ఇచ్చిందట.

ఎక్కడిదీ భావన పుట్టింది. ఏ విధంగా? సరే ఈ పాట చూడండి.

నిదురించే తోటలోకి పాట ఒకటి వచ్చింది
కన్నుల్లో నీరు తుడిచీ కమ్మటి కల ఇచ్చింది

శేషేన్ కేవలం రాసుకున్న ఆ పాట ఇంత భావనలను మూట కట్టుకొని మనకు ఇచ్చివచ్చాడు ఈ మహానుభావుడు. ఎంత లోతుకి దిగి ఆలోచన చేసుకుంటాడో. ఏమనుకుంటాడో. పాట ఒకటి వచ్చింది అంటే చాలు. అర్థం చేయడానికి. కమ్మటి కలం ఇచ్చింది అనే భావన కళ్లముందు కనబడుతుంది కదా.

రమ్యంగా కుటీరాన రంగవల్లులల్లిందీ
దీనురాలి గూటిలోన దీపంగా వెలిగిందీ
శూన్యమైన వేణువులో ఒక స్వరం కలిపి నిలిపిందీ
అకురాలు అడవికి ఒక ఆమని దయచేసిందీ

ముగ్గులు వేస్తుంది ఈ భావన. దీపమై వెలుగుతుంది. ఏ వేణువుకైనా శూన్యలోనే ఉంటుంది కదా. కనుక ఆ శూన్యంలో స్వరాలు కలుపుతున్నాయి. అకురాలు అడవికి ఒక ఆమని దయచేసింది. ఆ మాటలు మాట్లాడుకుంటాయి. అశలు అకులు, దిగులు, రాలిపోయేవి. ఆమనిని తెప్పిస్తుంది. అది అడవి. అందులో ఉందో అశ. అకాశంలో నుంచి నదికి దిగి అక్కడ నదీతీరాన నిలబడి ఒక పడవ వస్తుందని, ఎవరైనా వస్తారా అనీ, వస్తే బాగు అనుకుంటూ వచ్చి తీరుతుందనే నమ్మకం..

విఫలమైన నా కోర్కెల వేలాడే గుమ్మంలో
ఆశల అడుగులు వినబడి అంతలో పోయాయి
కొమ్మల్లో పక్షుల్లారా!
గగనంలో మబ్బుల్లారా!
నది దోచుకుపోతున్న నావను ఆపండీ!
రేవు బావురు మంటోందని నావకు చెప్పండీ!



ఈ పాట లింకు ఇక్కడ https://www.youtube.com/watch?v=fgmx0Q887RI

ఈ చివరి పాట భాగంలో మరికొన్ని క్లైమాక్స్ పవర్ పరాకాష్ఠలో భావనల ప్రవాహం సాగిస్తూ ఉంటుంది.

అక్కడే గుమ్మంలోనే కోర్కెలు వేళ్లాడుతున్నాయి. అవి విఫలమైనాయి. ఆశలు వస్తాయా రావా, వినబడతాయా లేదా. పక్షుల్లారా అని పిలుస్తున్నాయి, మబ్బుల్ని రమ్మంటున్నారు.

(ఇది రచయిత కవిత్వం కాదు. ఆయన అద్భుత ఆలోచనతో నా వివరణ)

నది దోచుకుంటున్నది.
నావను ఆపుతున్నారు.
రేవు అక్కడే ఏడుస్తున్నది బావురమని.
ఇది మేఘ సందేశం కాదు.
నదీ సందేశం.
నావకు సందేశం.
భావగీతికా సందేశం.

ఇంకా వస్తారు అనే ఆశే బతికిస్తుంది, రచయితను, గేయానికి, స్వరరచయితకు. కథానాయికకు బతికిస్తుంది. ఎంత గంభీరమైన, స్పష్టమైన, లోతైన, గాఢమైన, కనబడని, వినబడని, ఈ భూమినుంచి ఆకాశం దాకా వినబడేట్టు అరుస్తున్నట్టు స్పష్టంగా చెప్పగలిగిన కవి ఎవరు?

ఇక ఆయన పద్యం ఎంత గంభీరంగా ఉంటుందో. ఆ గర్వాంధులను కబంధులను చెప్పుతో కొట్టినట్లు ఉంటుంది.

'శ్రీమన్మంగళ కల్కిమూర్తి పరిశుష్కీభూత ధర్మావనో
ద్దామక్షేత్ర పవిత్ర కీర్తి ఘన ధారా ఘోర ఖడ్గమ్మునన్
భూమీ జీవ పరిశ్రమాహరణ సంభూతార్థ గర్వాంధులన్
గ్రామ గ్రామ కబంధులన్ విలిచి సత్కారంబుగావించుతన్'

భావ గద్యపద్య మహాకవి

భావ్య గద్య పద్య మహాకవి అనడానికి మచ్చుకు ఈ కవి సమ్మేళనం వినండి. ఇంటర్వ్యూ చూడండి. కవి సమ్మేళనంలో ఆకాశవాణి 14 ఏప్రియల్ 1983 రుధిరోద్గారి నామ ఉగాది నాడు రవీంద్ర భారతి (హైదరాబాద్) పాడించినవి దొరుకుతాయి. నిర్వహించిన పెద్దలు శ్రీ సుధామ గారు. వారు ఎన్నో గొప్ప కవితా కార్యక్రమాలు ఇప్పటికీ చేస్తున్నారు. https://www.youtube.com/watch?v=0kz2_AlsM6c

ఇది దూరదర్శన్ లో ప్రముఖ రచయిత వోలేటి పార్వతీశం గారు చేసిన ఇంటర్వ్యూ.

[http://seshendrasharma.weebly.com, Interview by DoorDarshan Kendra (D.D. Yadagiri : Hyderabad Telangana 1999). Interviewer Sri Voleti Parvathisham]

https://www.youtube.com/watch?v=wwuHRYK-XLE (Interview with Dr.Gunturu Seshendra Sharma)



మాడభూషి శ్రీధర్